నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష హోదాను పొందిన పార్టీ?




## ఉద్యమ చరిత్ర-1

**1. కింది వాక్యాలను పరిశీలించండి.**
1) త్రిలింగ దేశానికి తెలంగాణ అని ఢిల్లీ సుల్తాన్‌లు నామకరణం చేశారు
2) తెలంగాణ అనే పదం స్పష్టంగా వెలిచర్ల శాసనంలో పేర్కొన్నారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ :**
**తెలంగాణ పదానికి గల చారిత్రక నేపథ్యం –**
- తెలంగాణ అనే పదం 'టలింగాన్' అనే పేరుతో మొదటిసారి టాలమీ రచించిన జాగ్రఫీ అనే గ్రంథంలో కనిపించింది. తెలంగాణ ప్రజల గురించి మార్కండేయ పురాణం, వాయు పురాణంలో ప్రస్తావించగా, ఇంద్ర వర్మ వేయించిన పూర్తి శిలా శాసనంలో తిల్లింగ అనే పేరుతో మొదటిసారి బయటపడింది. కాకతీయుల కాలం నాటికి ఈ తిల్లింగ త్రిలింగ దేశంగా మారింది. (త్రిలింగ దేశానికి తెలంగాణ అని ఢిల్లీ సుల్తాన్‌లు నామకరణం చేశారు. తెలంగాణ అనే పదాన్ని మహమ్మద్ బిన్ తుగ్లక్ ఎక్కువగా వ్యవహరించాడు. ఈ పదం అసఫ్‌జాహీల కాలం నుంచి స్థిరపడింది. అరబ్బులు, పర్షియన్ చరిత్రకారులు తెలంగాణ తెలుగు ప్రాంతాన్ని లేదా తిలింగ్ అని పిలిచేవారు. తెలంగాణ అనే పదం స్పష్టంగా వెలిచర్ల శాసనంలో పేర్కొన్నారు.) కుతుబ్‌షాహీల కాలంలో తెలంగాణ ప్రాంతం గోల్కొండ సామ్రాజ్యంలో భాగంగా ఉండేది. తరువాత అసఫ్‌జాహీల కాలంలో హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉంది. చౌదరి, వెల్లోడి, బూర్గుల రామకృష్ణారావు పరిపాలన కాలంలో తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా ఉంది.

**2. కింది వాక్యాలను పరిశీలించండి.**
1) 1725లో నిజాం-ఉల్-ముల్క్ హైదరాబాద్‌లో అసఫ్‌జాహీ రాజ్యాన్ని స్థాపించాడు.
2) 1948, సెప్టెంబర్ 17న భారత్‌లో విలీనమైన తరువాత 1948, సెప్టెంబర్ 18 నుంచి 1956 వరకు జె ఎన్ చౌదరి, వెల్లోడి, బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రాన్ని పరిపాలించారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : బి**

**వివరణ :** 1724లో నిజాం-ఉల్-ముల్క్ హైదరాబాద్‌లో అసఫ్‌జాహీ రాజ్యాన్ని స్థాపించాడు
- మీర్ ఉస్మాన్ అలీఖాన్‌ను భారత సైన్యం ఆపరేషన్ పోలో ద్వారా ఓడించి, నిజాం రాజ్యాన్ని భారత్‌లో విలీనం చేసింది. 1948, సెప్టెంబర్ 17న భారత్‌లో విలీనమైన తరువాత 1948, సెప్టెంబర్18 నుంచి 1956 వరకు జె.న్. చౌదరి, వెల్లోడి, బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రాన్ని పాలించారు. 1956, నవంబర్ 1న తెలంగాణ-ఆంధ్రప్రాంతాలు విలీనం కావడంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.

**3. కింది వాక్యాలను పరిశీలించండి.**
1) భగేలాలు సాధారణంగా వ్యవసాయ బానిసలు
2) నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో భగేలా పద్ధతి అమల్లో ఉండేది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ:** భగేలాలు సాధారణంగా వ్యవసాయ బానిసలు. భగేలా భూమిలేక నిస్సహాయుడై, పన్ను చెల్లించలేక దాసునిగా మారి బకాయికి ప్రత్యామ్నాయంగా వెట్టి చాకిరీ చేసేవాడు. అప్పులు తీర్చలేని భగేలా వివాహం చేసుకుంటే అతని భార్య కూడా చేయాల్సి వచ్చేది. (నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో భగేలా పద్ధతి అమలులో ఉండేది.) ఈ వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని నిజాం ప్రభుత్వం 1930లో భగేలా పన్ను నిర్మూలన కోసం తీర్మానించింది.

**4. కింది వాటిని కాలక్రమానుసారం క్రమం చేయండి.**
1) వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం
2) మహిళల గౌరవ మర్యాదలను కాపాడే చట్టం
3) బాల కార్మిక నిషేధ చట్టం
4) బాలకార్మికుల హక్కుల, కమిషన్ల చట్టం
5) జాతీయ బాలల హక్కుల చట్టం
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1-2-3-4-5 బి) 4-3-2-1-5
సి) 5-3-2-1-4 డి) 5-2-3-4-1
**జవాబు : ఎ**

**వివరణ:** వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం – 1976
- మహిళల గౌరవ మర్యాదలను కాపాడే చట్టం – 1986
- బాల కార్మిక నిషేధ చట్టం – 1986
- బాల కార్మికుల హక్కుల, కమిషన్ల చట్టం – 2005
- జాతీయ బాలల హక్కుల చట్టం – 2006

**5. కింది వాక్యాలను పరిశీలించండి**
1. 1857లో నాసిరుద్దౌలా మరణానంతరం 5వ నిజాంగా అఫ్జలుద్దౌలా రాజ్యానికి వచ్చాడు
2. అఫ్జలుద్దౌలా కాలంలో (Cuthbert Davidson) కుత్బర్ట్ డేవిడ్సన్, రిచర్డ్ టెంపుల్ హైదరాబాద్ రెసిడెంట్‌గా పనిచేశారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ:** 1857లో నాసిరుద్దౌలా మరణానంతరం 5వ నిజాంగా అఫ్జలుద్దౌలా రాజ్యానికి వచ్చాడు. హైదరాబాద్ రాజ్యాన్ని అతి తక్కువ కాలం (12 ఏళ్లు) పాలించిన నిజాం. అఫ్జలుద్దౌలా కాలంలో కుత్బర్ట్ డేవిడ్సన్, రిచర్డ్ టెంపుల్ హైదరాబాద్ రెసిడెంట్‌గా పనిచేశారు. ఇతని కాలంలోనే బ్రిటిష్ రెసిడెన్సీపై దాడి జరిగింది.

**6. కింది వాక్యాలను పరిశీలించండి.**
1) మీర్ మహబూబ్ అలీఖాన్ కాలంలో స్థాపించిన స్కూల్స్ – సిటీ హైస్కూల్, ఇంజినీరింగ్ కాలేజీ – 1870
2) మీర్ మహబూబ్ అలీఖాన్ కాలంలో స్థాపించిన స్కూల్స్ – బిల్గామి బాలికల పాఠశాల – 1878
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ:** మీర్ మహబూబ్ అలీఖాన్ కాలంలో స్థాపించిన స్కూల్స్ – కాలేజీలు
- సిటీ హైస్కూల్, ఇంజినీరింగ్ కాలేజీ –1870
- ముల్లా అబ్దుల్ ఖయ్యూం సెంట్రల్ లైబ్రరీ (అసఫియా లైబ్రరీ) – 1872

చాదర్ ఘాట్ హైస్కూల్ 1872
మదర్సా-ఇ-ఆలియా – 1873
బిల్గామి బాలికల పాఠశాల – 1878

**7. కింది వాక్యాలను పరిశీలించండి.**
1) జోగినీ స్త్రీకి పసుపు పూసి వేపమండలతో తయారుచేసిన చీరకట్టే పద్ధతిని పుటం అంటారు.
2) బ్రహ్మి, మహేశ్వరి, కౌమరి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి అనే ఏడు మంది స్త్రీ దేవతలను సప్త మాతృకలుగా చెబుతారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ కావు
**జవాబు : సి**

**వివరణ :** జోగిని స్త్రీకి పసుపు పూసి వేపమండలతో తయారు చేసిన చీరకట్టే పద్ధతిని పుటం అంటారు. బ్రహ్మి, మహేశ్వరి, కౌమరి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి అనే ఏడు మంది స్త్రీ దేవతలను సప్త మాతృకలుగా చెబుతారు. ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ గ్రామదేవతలు వీరి స్వరూపాలే. పోతరాజు ఈ దేవతలకు తమ్ముడు లేదా సేవకుడు

**8. ముల్కీ ఉద్యమ పితామహుడు అని ఎవరిని అంటారు?**
1) మొదటి సాలార్‌జంగ్
2) మహరాజ కిషన్ పెర్షాద్
3) మూడో సాలార్‌జంగ్
4) నాలుగో సాలార్ జంగ్
**జవాబు : 2**

**వివరణ :** మహరాజ కిషన్ పెర్షాద్
- 1907లో మహరాజ సర్ కిషన్ పెర్షాద్ లాల్ దర్వాజ మాతేశ్వర దేవాలయంలో బోనాల పండుగను మొదలు పెట్టాడు. ఇతను ముల్కీల హక్కుల కోసం పోరాడాడు. (అందువల్ల ఇతన్ని ముల్కీ ఉద్యమ పితామహుడు అంటారు)

**9. 1919లో ముల్కీ ఫర్మానా మీర్ ఉస్మాన్ అలీఖాన్ జారీ ప్రకారం కింది వాక్యాలను పరిశీలించండి.**
1) నాన్ ముల్కీ ఉద్యోగాలు తాత్కాలిక ఉద్యోగాలుగా పరిగణించి అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో రాత పరీక్షలు నిర్వహిస్తారు.
2) విద్యార్హత ఆధారంగా ఉద్యోగాల భర్తీ జరుగుతుంది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ :** 1910లో ముల్కీ ఫర్మానా మీర్ మహబూబ్ అలీఖాన్ జారీ చేశాడు.
- ఈ ఫర్మానాలోని అంశాలు – 1) నాన్ ముల్కీ ఉద్యోగాలు తాత్కాలిక ఉద్యోగాలుగా పరిగణించి అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో రాత పరీక్షలు నిర్వహించబడుతాయి.
2) మెరిట్ ద్వారా మాత్రమే ఎంపిక జరుగుతుంది.
3) ఉద్యోగ నియామకాల్లో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండకూడదు
4) విద్యార్హత ఆధారంగా ఉద్యోగాల భర్తీ జరుగుతుంది. స్థానికులకు తగినన్ని అర్హతలు ఉన్నప్పుడు ఆ పదవుల్లో వారినే నియమించాలి. స్థానికేతరులను నియమించరాదు.

**10. కింది వాక్యాలను పరిశీలించండి.**
1) హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు స్పీకర్ – వి.డి. దేశ్‌పాండే
2) హైదరాబాద్ డిప్యూటీ స్పీకర్ – పంపన గౌడ సక్రిప్ప (స్వతంత్ర అభ్యర్థి)
3) హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష హోదాను పొందిన పార్టీ – పి.డి.ఎఫ్
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవేవీ సరైనవి
**జవాబు : సి**

**వివరణ :** హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు స్పీకర్ – కాశీనాథరావు వైద్య
- హైదరాబాద్ డిప్యూటీ స్పీకర్ – పంపన గౌడ సక్రిప్ప (స్వతంత్ర అభ్యర్థి)
- హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష హోదాను పొందిన పార్టీ – పి.డి.ఎఫ్
- ప్రతిపక్ష నాయకుడు – వి.డి. దేశ్‌పాండే (మరాఠ్వాడ ప్రాంతానికి చెందినవాడు)

**11. కింది వాక్యాలను పరిశీలించండి.**
1) 1950 జనవరి 26న ఆమోదించిన భారత రాజ్యాంగంలోని రాష్ట్రాల 'బి' కేటగిరీ జాబితాలో హైదరాబాద్ రాష్ట్రాన్ని చేర్చారు.
2) వెల్లోడి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1952 మార్చి 10న ఎన్నికల ద్వారా బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం ఏర్పడే వరకు కొనసాగారు
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు :ఎ**

**వివరణ :** 1950లో హైదరాబాద్ రాజ్యాంగ హోదా : 1950, జనవరి 26న ఆమోదించిన భారత రాజ్యాంగంలో హైదరాబాద్‌ను 'బి' కేటగిరీ రాష్ట్రాల్లో చేర్చారు. అదే రోజు చివరి మీర్ ఉస్మాన్ అలీఖాన్ తర్వాత ముఖ్యమంత్రిగా వెల్లోడి బాధ్యతలు చేపట్టారు.
- **మిలిటరీ ఆపరేషన్, ఇంటిగ్రేషన్ :** భారత ప్రభుత్వం 1948, సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యంపై సైనిక చర్యను నిర్వహించింది.
- నిజాం మంత్రివర్గం రాజీనామా చేయడంతో ఈ ఆపరేషన్ హైదరాబాద్‌ను స్వాధీనం చేసుకుంది.
- **కొనసాగుతున్న ప్రాముఖ్యత, యు.ఎన్ జోక్యం:** సైనిక చర్య జరిగినప్పటికీ, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో నిజాం ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కారణంగా పాక్షికంగా 1950, జనవరి 26 వరకు హైదరాబాద్ రాజ్ ప్రముఖ్‌గా ఉంది.
- నాయకత్వ పరివర్తన – 1952, మార్చి 6న ఎన్నికల ద్వారా బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం ఏర్పడే వరకు వెల్లోడి ముఖ్యమంత్రిగా పని చేశారు.
- ప్రాదేశిక విభాగం – 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చే నాటికి భారతదేశ భూభాగం నాలుగు విభాగాలుగా విభజించారు. ఈ కథనం హైదరాబాద్‌ను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడం, ఆ ప్రాంతంలోని తదుపరి రాజకీయ పరిణామాలను చుట్టుముట్టే సంఘటనల క్రమాన్ని వివరిస్తుంది.

**12. కింది వాక్యాలను పరిశీలించండి.**
1) ఆసామి షక్మీదారుడు 12 ఏళ్ల వరుసగా ఒక భూమిని కౌలుకు తీసుకుంటే అతడు షక్మీదారుడుగా మారుతాడు.
2) 1989లో కౌలు విధానాలపై నియమించిన కమిటీ ఎం.ఎస్ భరూచా కమిటీ
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ :** భూసంస్కరణలు
- నిజాం సంస్థానంలో కింది కౌలు చెల్లింపు పద్ధతులుండేవి
- పండిన పంటలో కొంత భాగాన్ని కౌలు శిస్తుగా చెల్లించే విధానం. ఈ విధానంలో కౌలు చెల్లించే విధానం స్థిరంగా ఉండేవి. నగదు రూపంలో కూడా కౌలును చెల్లించేవారు.
- కౌలుదారులు ప్రధానంగా రెండు రకాలుగా ఉండేవారు.
- షక్మీదారులు ఈ విధానంలో భూస్వాములు కౌలుదారులను శాశ్వతంగా నియమించేవారు. అందువల్ల వీరిని రక్షిత కౌలుదారులు అని కూడా అంటారు. వీరు చాలా తక్కువగా ఉండేవారు.
- ఆసామి షక్మీదారులు భూస్వాములు తాత్కాలికంగా నియమించే కౌలుదారులను ఆసామి షక్మీదారులు అంటారు. వీరికి భూమిపై ఎలాంటి హక్కులు ఉండవు. ఆసామి షక్మీదారుడు 12 ఏళ్ల వరుసగా ఒక భూమిని కౌలుకు తీసుకుంటే అతడు షక్మీదారుడుగా మారుతాడు. 1989లో కౌలు విధానాలపై నియమించిన కమిటీ – ఎం.ఎస్. భరూచా కమిటీ.


దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

## నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

### ఐకార్‌లో...
**ఐకార్- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేజ్ రీసెర్చ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 36
- పోస్టులు: రెసిడెంట్ కన్సల్టెంట్, యంగ్ ప్రొఫెషనల్స్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 15
- వెబ్‌సైట్: https://iimr.icar.gov.in

### నైపర్‌లో..
**మొహాలీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 32
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: ఫార్మాకో-ఇన్ఫర్మాటిక్స్, ఫార్మాస్యూటిక్స్, బయోటెక్నాలజీ, మెడికల్ డివైజెస్ తదితరాలు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: మే 6
- వెబ్‌సైట్: www.niper.gov.in

### పవన్ హాన్స్‌లో...
**ప్రభుత్వ సంస్థ పవన్ హాన్స్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: జనరల్ మేనేజర్, జాయింట్ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 30
- వెబ్‌సైట్: www.pawanhans.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్
**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్...జనరల్ సైన్స్, భారతదేశచరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# Let's have a cup of tea,..?



## Question Tag
Whether the given statement is right or wrong should be confirmed with the help of a question tag.

**Rules:** 1. Question tag is separated from the statement with comma (,).
2. It begins with a small letter.
3. It doesn't take main verbs. It takes only helping verbs.
4. If the statement has a helping verb, it can be used in question tag otherwise according to main verb suitable 'do' form verb should be taken.

**Syntax:** 1. Sub+ H.V+ M.V + Obj, H.V +n't + Sub +?

| | |
|---|---|
| Am | Aren't |
| Is | Isn't |
| Are | Aren't |
| Was | Wasn't |
| Were | Weren't |
| Do | Don't |
| Does | Doesn't |
| Did | Didn't |
| Have | Don't |
| Have+ V3 | Haven't |
| Has | Doesn't |
| Has + V3 | Hasn't |
| Had | Didn't |
| Had + V3 | Hadn't |
| Will | Won't |
| Shall | Shan't |
| Can | Can't |
| May | Mayn't |
| Must | Mustn't |
| Need | Needn't |
| Would | Wouldn't |
| Should | Shouldn't |
| Might | Mightn't |
| V1 | Don't |
| V1(s/es/ies) | Doesn't |
| V2 | Didn't |

**e.g:** Swetha is playing chess, isn't she?
If a statement is in affirmative, question tag will be negative.
2. Sub+ H.V+ not+ M.V + Obj, H.V + Sub +?
e.g: Swetha is not playing chess, is she?
If a statement is in negative, question tag will be affirmative.
Verb in Statement
Verb in Question Tag
Negative Words: The following words are semi-negatives. If there is any semi negative in a statement, the question tag will be affirmative.
No, Not, None, Nobody, Nothing, Never, Neither, Nil, Rarely, seldom, Hardly, Scarcely, Barely, few, little.

**e.g:**
i. I am a teacher, aren't I?
ii. I am not a teacher, am I?
iii. Bheem will teach you, won't he?
iv. Bheem will not teach you, will he?
v. We shall go, shan't we?
vi. We shall not go, shall we?
vii. Shreya Ghoshal can sing, can't she?
viii. He has a book, doesn't he?
ix. He has bought a book, hasn't he?
x. Student have doubts, don't they?
xi. Students have asked doubts, haven't they?
xii. You had a car, didn't you?
xiii. You had driven a car, hadn't you?
xiv. He explains it, doesn't he?
xv. They explain it, don't they?
xvi. She explained it, didn't she?

**Some more examples**
1. He eats few fruits, does he?
2. He eats a few fruits, doesn't he?
3. I want little sugar, do I?
4. I want a little sugar, don't I?
5. He has money, doesn't he?
6. He has no money, does he?
7. She tells the truth, doesn't she?
8. She hardly tells the truth, does she?
9. We seldom watch the movies, do we?
10. We watch the movies, don't we?

**Sentences with "There":**
1. There is a flower, isn't there?
2. There is no flower, is there?
3. There are beautiful girls, aren't there?
4. There are no beautiful girls, are there?

| Subject | Pronoun in QuestionTag |
|---|---|
| Some of them | They |
| Some of us | We |
| Some of you | You |
| Some of the people | They |
| One | One |
| This/That | It |
| These/Those | They |

1. Some of them are nice, aren't they?
2. Some of them are not nice, are they?
3. Some of us are intelligent, aren't we?
4. Some of you were very tall, weren't you?
5. One must love one's country, mustn't one?
6. These are the finest apples, aren't they?
7. Those were the great leaders, weren't they?
8. This is my book, isn't it?
9. This is not my book, is it?
10. That was not theirs, was it?

Indefinite Pronouns
Subject in Question Tag
Somebody
they
Someone
Everybody
Nobody
None

**Ex:** 1. Somebody is knocking at the door,......?
isn't they? (X), aren't they? (✓)
2. Nobody likes me.......?
does they? (X), do they? (✓)
3. Everyone was in Kurnool yesterday.....?
wasn't they? (X), weren't they? (✓)
4. Someone has written a letter......?
hasn't they? (x) haven't they? (✓)

**Imperative Sentences:**
Imperative positive sentences - Won't you?
Imperative negative sentences - Will you?

1. Lift the bag, can't you?
2 Shut up, can't you?
3. Don't make a noise, will you?
4. Never come late, will you?

**Ex:** 1. Please close the window, will you?
2. Please don't close the window, will you?

If a statement begins with "Let + obj", ques tion tag will be "shall + sub"
1. Let me go, shall I?
2. Let not me go, shall I?
3. Let us enjoy, shall we?
4. Let not us enjoy, shall we?

**Select the Suitable question tags.**

**1. You wanted that,........?**
1) do you 2) did you
3) don't you 4) didn't you

**2. He will be coming,……..?**
1) will he 2) won't he
3) willn't he 4) does he

**3. After all this time you'd think he'd have forgotten,….......?**
1) wouldn't you
2) haven't you
3) would he
4) wouldn't he

**4. You may think you know the answer but you don't,…………..?**
1) don't you 2) does you
3) do you 4) did you

**5. It's great to see each other again,…………..?**
1) is it 2) isn't it
3) are they 4) aren't they

**6. He'll go to university,…… …..?**
1) is he 2) isn't he
3) won't he 4) willn't he

**7. Hello. This is Rahul. Could I speak to Arjun, please? I hope he isn't busy,…… ……..?**
1) is he 2) isn't he
3) could I 4) couldn't I

**8. I am a teacher,……?**
1) am I 2) amn't I
3) are I 4) aren't I

**9. Let's have a cup of tea,… …..?**
1) shall I 2) have they
3) shall we 4) do we

**10. RK Sir teaches English,..........?**
1) is he
2) doesn't he
3) isn't he 4) does he

Answers:
1-4 2-2 3-1 4-3 5-2
6-3 7-1 8-4 9-3 10-2


Ramakrishna
Senior English Faculty
RAMAIAH COMPITITIVE COACHING CENTRE, Hyd

## డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

**1. ఇటీవల తైవాన్‌లో సంభవించిన భూకంపానికి సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.**
1. 1999 తర్వాత వచ్చిన అత్యంత భారీ భూకంపం ఇదే
2. భూ ఉపరితలానికి సుమారు 35 కి.మీ లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించారు
3. రిక్టర్ స్కేలుపై 7.2 తీవ్రతతో సంభవించినట్లు తైవాన్ భూకంప పరిశీలన సంస్థ గుర్తించింది
4. పైవన్నీ సరైనవే
**జవాబు. 4**

**2. భూకంపాలు ఎన్ని రకాలుగా సంభవిస్తాయి?**
1. నాలుగు 2. మూడు
3. ఐదు 4. ఆరు
**జవాబు. 2**

**3. అగాధ భూకంపాలకు సంబంధించి సరైనది?**
1. నాభి లోతు 400-800 కి.మీ వరకు ఉంటుంది
2. పలకలు కలుసుకునే ప్రాంత సరిహద్దుల్లో ఎక్కువ శాతం సంభవిస్తాయి
3. పలకలు దూరంగా జరిగే సరిహద్దుల వద్ద ఎక్కువగా సంభవిస్తాయి
4. పైవన్నీ సరైనవే
**జవాబు. 2**

**4. ఇటీవల ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి (నాటో) ఎన్నో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు?**
1. 55వ 2. 65వ
3. 75వ 4. 45వ
**జవాబు. 3**

**5. నాటో ప్రధాన కార్యాలయం ఉన్న ప్రదేశం?**
1. బ్రస్సెల్స్ 2. పారిస్
3. న్యూయార్క్ 4. సిడ్నీ
**జవాబు. 1**

**6. ఇటీవల క్యాన్సర్ చికిత్స కోసం 'కార్ టీ సెల్ థెరపీ' అనే విధానాన్ని ఏ ఐఐటీ పరిచయం చేసింది?**
1. బాంబే ఐఐటీ 2. ఢిల్లీ ఐఐటీ
3. బెంగళూరు ఐఐటీ
4. పైవేవీ కాదు
**జవాబు. 1**

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో...